
సిరిసిల్లకల్చరల్: జెండావందనం చేస్తున్న జడ్జి పుష్పలత


ముస్తాబాద్‌లో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు


బోయినపల్లి: జెడ్పీ సీఈవో వినోద్, తదితరులు


వేములవాడరూరల్: మార్కెట్ కమిటీ కార్యాలయంలో..

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

జిల్లావ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రం, మండలాలు, గ్రామాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను కొనియాడారు. పలుచోట్ల ఉద్యమకారులను సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కోర్టులో అడిషనల్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి. పుష్పలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీచౌక్‌తో పాటు మున్సిపల్ ఆఫీసులో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ పోసు వాణి జెండాను ఎగురవేశారు. సెస్‌లో చైర్మన్ చిక్కాల రామారావు, ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జెండావిష్కరించగా.. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్‌ఎస్ పట్టణ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో జిందం చక్రపాణి జెండా ఎగురవేశారు.

– సాక్షి నెట్‌వర్క్


సిరిసిల్ల టౌన్: బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు


కోనరావుపేటలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్, సిబ్బంది


గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో..


చందుర్తి సెస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సెస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు


వేములవాడ : తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించిన బీఆర్‌ఎస్ నాయకులు


తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


ఇల్లంతకుంట: వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో..


రుద్రంగి: తహసీల్దార్ కార్యాలయంలో


వీర్నపల్లిలో..

క్లుప్తంగా

హామీలు అమలు చేస్తున్నాం

సిరిసిల్లటౌన్: ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం డీసీసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు సిలిండర్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, సన్నం బియ్యం పంపిణీ వంటి మసంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. నేతన్నలకు గత ప్రభుత్వం పెట్టిన రూ. 200 కోట్ల బకాయిలు ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు 65వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ సంగీతం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు, సూర దేవరాజు, ఆడెపు చంద్రకళ, వనిత తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ



గంభీరావుపేట: మండలంలోని గోరింటాలలో రెడ్డి సంఘ భవన నిర్మాణానికి నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు సోమవారం భూమిపూజ చేశారు. అనంతరం సముద్రలింగాపూర్‌లో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో, కోళ్లమద్దిలోని రేణుకా ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో రవీందర్‌రావు పాల్గొన్నారు. ఆయన వెంట సెస్ మండల డైరెక్టర్ నారాయణరావు, నాయకులు వెంకటస్వామిగౌడ్, కొమిరిశెట్టి లక్ష్మణ్, బాల్‌రెడ్డి, అంజిరెడ్డి, సదాశివరెడ్డి, రేఖ తదితరులున్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

కోనరావుపేట: మండలకేంద్రంలో ఈనెల 4న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు సెస్ ఏఈ దివ్య తెలిపారు. మండలకేంద్రంలోని రైతువేదికలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని వేములవాడటౌన్, వేములవాడ రూరల్, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి మండలాల్లోని వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

బోయినపల్లి: మండలంలోని తడగొండలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ సోమవారం వైభవంగా జరిగింది. మహిళలు పోచమ్మ తల్లికి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతల విగ్రహాలు ప్రతిష్ఠించారు. వేములవాడ సాగర్ పంతులు ఆధ్వర్యంలో పూర్ణాహుతి హోమం, పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. గ్రామస్తులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: వల్లంపట్లలో రజక సంఘ ఆధ్వర్యంలో మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. పోచమ్మ బోనాలు, మడేలేశ్వర స్వామి ఈదలమ్మ బోనాలు నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి మాజీ సర్పంచ్ అనసూయ రూ.25వేలు సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మొగిలి చంద్రయ్య, పురోహితులు హనుమంతు శర్మ, సంతోష్ శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

ముస్తాబాద్: భూ భారతి రెవెన్యూ సదస్సులను ఈనెల మంగళవారం నుంచి మండలంలో నిర్వహిస్తుందని తహసీల్దార్ సురేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. 3న చిప్పలపల్లి, కొండాపూర్, 4న నామాపూర్ తుర్కపల్లి, 5న మద్దికుంట, ఆవునూర్, 6న బందనకల్, గూడూరు, 9న మొర్రాపూర్, గూడెం, 10న చీకోడు, మోహినికుంట, 11న తెర్లుమద్ది, మొర్రాయిపల్లె, 12న ముస్తాబాద్, పోతుగల్‌లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు.

కోనరావుపేట: కొలనూర్, బావుసాయిపేటలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వరలక్ష్మి తెలిపారు. రెండు గ్రామాల్లో మంగళవారం నిర్వహించే భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

నూతన కార్యవర్గం



కోనరావుపేట: గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా దండు మహిపాల్ ఎన్నికయ్యారు. సోమవారం సమావేశమైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కోలాకాని నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా రాస రవీందర్ రెడ్డి, సెక్రెటరీగా ధూర్ల నారాయణ, క్యాషియర్‌గా మాందాల సంజీవ్, సలహాదారులుగా పాక మహేశ్, కస్తూరి కిషన్‌రెడ్డి, కస్తూరి దశరథ్ రెడ్డి, కాసార్ల రాజు, ఆముద రఘు ఎన్నికయ్యారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు


బోయినపల్లి: తనిఖీ చేస్తున్న ఎస్సై రాజ్‌కుమార్, ఎంఏవోలు

బోయినపల్లి: విత్తన దుకాణాదారులు నిబంధనలు పాటించాలని ఎస్సై రాజ్‌కుమార్ పేర్కొన్నారు. బోయినపల్లి, రుద్రంగి ఎంఏవోలు ప్రణీత, ఎం.ప్రియదర్శినితో కలిసి సోమవారం మండలంలోని కొదురుపాక, స్తంభంపల్లి, బోయినపల్లిలోని విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్కులు, అమ్మకాల నిలువలను పరిశీలించారు. ఎంఏవో మాట్లాడుతూ... ఈ సీజన్‌లో మండలంలో 6,500 ఎకరాల్లో పత్తి సాగు చేసే అవకాశం ఉందన్నారు. మండలంలోని విత్తన డీలర్ల వద్ద 11,394 పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ


సిరిసిల్ల టౌన్ : రాజీవ్‌నగర్‌లో భూమిపూజ చేస్తున్న చొప్పదండి ప్రకాశ్


ముస్తాబాద్ : భూమిపూజ చేస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల పరిధిలోని రాజీవ్‌నగర్‌లో సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ భూమిపూజ చేశారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్, నాయకులు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేటలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలువురు నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేశారు. నాయకులకు ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు.

బోయినపల్లి: మండలంలోని కోరెం, దేశాయిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో బీమ జయశీల, వీసీ నిమ్మ వినోద్‌రెడ్డి, నాయకులు గడ్డం తిరుపతిరెడ్డి, ఎమిరెడ్డి సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశ్, తదితరులున్నారు.

కోనరావుపేట: మండలంలోని నాగారంలో ఇందిరమ్మ ఇళ్లకు ఏఎంసీ డైరెక్టర్ అప్పాల నాగభూషణం సోమవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. నాయకులు బొమ్మెన భాస్కర్‌రావు, సైండ్ల నాగరాజు, మ్యాకల స్వామి, నాగరాజు, రాజశేఖర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో పలు ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణశాఖ అధ్యక్షుడు చెన్ని బాబు, ఈవో ప్రవీణ్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, నాయకులు గిరిధర్‌రెడ్డి, గోపాల్, శ్రీనివాస్, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని గూడూరులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చాకలి బాబు, కార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చాకలి రమేశ్, నాయకులు రాజు, రమేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి : మండలంలోని లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి కోరారు. జోగాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్, మాజీ సర్పంచ్ నాగం రామమల్లు, మాసీ ఎంపీటీసీ సభ్యులు మ్యాకల గణేశ్, ఎస్సీ సెల్ నాయకుడు మ్యాధరి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై ప్రజావేదిక

వేములవాడరూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకం పనులపై సోమవారం వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో నాలుగో విడత ప్రజావేదిక నిర్వహించారు. వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాల్లో ఈ ఆర్థిక సంవత్సరం రూ.2 కోట్ల పనులు నిర్వహించారు. ఇందులో రూ.7,425 సిబ్బందిని రికవరీ చేయగా రూ.3 వేలు జరిమానా విధించారు. మొత్తం రూ.2 కోట్లలో రూ.10 వేల పనులపై వ్యత్యాసం రావడంతో వారికి ఈ జరిమానా విధించినట్లు ఏపీవో మల్లయ్య తెలిపారు. డీఆర్‌డీవో శేషాద్రి, ఏపీవో రామారావు, ఎంపీడీవో శ్రీనివాస్, అంబుడ్స్‌మెన్ ప్రకాష, క్యూసీ నవీన్, ఏపీవో మల్లయ్య, ఈసీ, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, పాల్గొన్నారు.

● **ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా సతీశ్**

వేములవాడ: వేములవాడ ముదిరాజ్ సంఘం అధ్యక్ష స్థానానికి ప్రజాస్వామ్య పద్ధతిలో రహస్య ఓటింగ్ ద్వారా సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో బైరి సతీశ్ విజయం సాధించారు. మొత్తం 390 ఓట్లుండగా, 293 పోలయ్యాయనీ, ఏదుల నాగరాజుపై 25 ఓట్ల మెజారిటీతో సతీశ్ గెలిచినట్లు ఎన్నికల అధికారి రేగుల దేవేందర్ తెలిపారు. సంఘం సభ్యులు అభినందించి సత్కరించారు.

● **మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు**

తంగళ్లపల్లి: మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి.రామ్మోహన్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో వాహనాల తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు.

● **ఘనంగా కల్యాణం**

ముస్తాబాద్: ముస్తాబాద్‌లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఆలయంలో ఉదయం గణపతి పూజ చేశారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణాన్ని అర్చకులు హరీశ్‌చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ



సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను చేపట్టారు. పాతబస్టాండ్‌లోని అమరవీరుల స్తూపం వద్ద విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందరోజుల కార్యాచరణ ప్రతిజ్ఞ ద్వారా ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ జూన్ 2 నుంచి సెప్టెంబర్ 9 వరకు పట్టణంలోని పురపాలక సంఘం ద్వారా జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పురోగతి సాధించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. శానిటేషన్, ఇంజినీరింగ్, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, మెప్మా విభాగాలు ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అనంతరం అమరవీరుల స్తూపం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన బొడ్రాయి ఉత్సవాలు


బొడ్రాయికి అభిషేకం చేస్తున్న గ్రామస్తులు

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంటలో బొడ్రాయి, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. చివరిరోజు బొడ్రాయిని గ్రామ కూడలిలో ప్రతిష్ఠించి అభిషేకం చేశారు. హనుమాన్ ఆలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన పూజలను మెట్టు రామశర్మ, శ్యాంసుందర్‌శర్మలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జనగామశరత్‌రావు, మాజీ సర్పంచ్‌లు భాగ్యశ్రీ, కళ, నాయకులు అనిల్, జింక తిరుపతి, స్వామిగౌడ్, సురేందర్‌రావు, భూమయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

9న అరుణాచల గిరి ప్రదక్షిణకు ఆర్టీసీ బస్సు

వేములవాడఅర్బన్: పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు వేములవాడ ఆర్టీసీ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సును నడపనున్నట్లు వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 9న సాయంత్రం వేములవాడ బస్టాండ్ నుంచి బయలుదేరి కరీంనగర్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్ మీదుగా అరుణాచలం బయలుదేరనుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం, వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం జూన్ 10న రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. 11న సాయంత్రం బయలుదేరి జూన్ 12 ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధికి వెళ్లనుందన్నారు. అనంతరం వేములవాడకు చేరుకుంటుందన్నారు. ఒక్కొక్కరికి రూ.4,500 ఉంటుందన్నారు. వేములవాడ, సిరిసిల్ల, కరీంనగర్ ప్రాంత ప్రజలు దగ్గరలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌లోని రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్ బుక్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9959225926, 7382851826, 9440521412నంబర్లలో సంప్రదించాలన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి


చందుర్తి ఎమ్మార్సీలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈవో

చందుర్తి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని మండల విద్యాధికారి వినయ్‌కుమార్ కోరారు. మండల ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠ్య పుస్తకాలను ఎంఈవో వినయ్‌కుమార్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం అందించడంతోపాటు అన్ని మౌలికవసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంగ తిరుపతి, గడప రఘుపతిరావు, భార్గవి, గుర్రం బాలకిషన్, చంద్ర శేఖర్, భూక్యా అమృతలాల్, బండ శంకర్, మధుసూదన్, నేదూరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేట: రైతులు సింగిల్‌విండో ద్వారా అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు. సోమవారం కోనరావుపేట సింగిల్‌విండోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మరిమడ్లకు చెందిన తొట్ల లింబయ్యకు రూ.6లక్షలు, బైరి సాయికుమార్‌కు రూ.5లక్షలు, తొట్ల లింగవ్వకు రూ.4లక్షలు, బావుసాయిపేటకు లౌడ్యా రాంజీకి రూ. 4 లక్షలు, అడవిపదిరకు చెందిన తిప్పారం బ్రహ్మయ్యకు రూ.10 లక్షల చొప్పున రుణాలను అందించారు. వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డైరెక్టర్ కరెడ్ల రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రుద్రంగి: మండలకేంద్రంలోని రామకృష్ణపూర్ కాలనీలో దారి పక్కన చెట్లు, ముళ్లపొదలు ఏపుగా పెరిగి దారిపైకి రాగా కాలనీవాసులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై శనివారం సాక్షిలో వాట్సాప్ కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి సోమవారం జీపీ సిబ్బందితో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు, చెట్లను తీసి వేయించారు. దీంతో కాలనీవాసులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి స్పందన

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

స్థల పరిశీలన

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో నిర్మించనున్న యాభై పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం సోమవారం అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థలంలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం రూ.13 కోట్లకు టెండర్ ఖరారు చేయగా స్థలాన్ని పరిశీలించారు.